జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 7 సంచిక 295 | హైదరాబాద్, జనవరి 04 గురువారం 2024 | 8 పేజీలు | వెల : 5.00

# హస్తానికి గులాబీ ముల్లు..

## తెలంగాణలో ఎలక్షన్ వార్ ఇంకా ముగియలేదా?



హైదరాబాద్: తెలంగాణలో ఎన్నికలు ముగిసి.. కాంగ్రెస్ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో.. పొలిటికల్‌గా పార్టీలన్నీ కాసింత సేదతీరొచ్చనే అనుకున్నారంతా. అందుకు తగ్గట్టే.. కొత్త ప్రభుత్వానికి కొంత టైమ్ ఇస్తామంటూ ప్రధానప్రతిపక్షం బీఆర్ఎస్ కూడా చెప్పింది. కానీ, వాస్తవ పరిస్థితి అలా కనిపించడం లేదు. శ్వేతపత్రాలతో కవ్వించిన కొత్త ప్రభుత్వానికి అంతే ఘాటుగా స్వేదపత్రంతో కౌంటర్ ఇచ్చింది గులాబీ పార్టీ. శ్వేతం,స్వేదం పత్రాలతో ఆగుతుందనుకున్న వార్.. ఇప్పుడు మరో స్థాయికి చేరింది. కాంగ్రెస్ 420 (ఫోర్ ట్వంటీ) హామీలు అంటూ.. ఒక బుక్‌లెట్‌నే రిలీజ్ చేసింది బీఆర్ఎస్. దీన్ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించింది. అయితే, కొత్త సర్కార్‌కు కొంత సమయం ఇద్దామనుకున్న బీఆర్ఎస్ ఇంత దూకుడుగా వెళ్లడానికి ప్రధాన కారణం.. అతి త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలేనని తెలుస్తోంది. ఎంత వేచిచూద్దామన్నా ఆ పరిస్థితి లేకపోవడం వల్లే గులాబీసేన.. ఇక రణమే అంటూ రంగంలోకి దిగింది. ఇప్పటికే పార్లమెంట్ స్థానాల వారీగా సమీక్షలు కూడా మొదలెట్టారు కేటీఆర్. ఇక, అవినీతి విషయంలో బీఆర్ఎస్‌ను సైడ్ చేసేసి.. బీజేపీ, కాంగ్రెస్ నేతలు మాటల తూటాలు పేల్చుకుంటున్నారు. కేసీఆర్ అవినీతిపై సీబీఐ విచారణ అంటూ ఎన్నికలకు ముందు చెప్పిన రేవంత్.. ఇప్పుడు మాటమార్చి న్యాయవిచారణ అంటున్నారనీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి , ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. దమ్ముంటే సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలన్నారు. అయితే, దీనికి కాంగ్రెస్ నుంచి కూడా అదేస్థాయిలో కౌంటర్ వచ్చింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల అగ్గి.. పార్లమెంటు ఎన్నికలు, స్థానిక ఎన్నికలు అయిపోయేదాకా కూడా రాజుకుంటూనే ఉంటుందని ప్రస్తుత పరిస్థితిని చూస్తే స్పష్టమవుతోంది. మరి, ఈ పొలిటికల్ నిప్పులు ఎవరికి లాభం చేకూరుస్తాయో? ఎవరిని నష్టపరుస్తాయో? చూడాలి.

# ప్రత్యేక హొదా అంశాన్ని ఎన్నికల్లో వాడుకుని వదిలేస్తున్నారు

## ఆల్ తెలుగు ప్రజాపార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు.

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): ప్రత్యేక హొదా కోసం అవసరమైతే కేంద్రం మెడలు వంచుతాము అని మాటలు చెపుతున్నారే తప్ప కార్యాచరణ అమలు చేయడానికి ఒక్క పార్టీ కూడా కృషి చేయట్లేదని ఆల్ తెలుగు ప్రజాపార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు అన్నారు. ప్రత్యేక హొదా అన్న హామీని ప్రతీ పార్టీ అధికారంలోకి రావడానికి వాడుకుంటున్నారే తప్ప అధికారంలోకి వచ్చాక కనీస ప్రయత్నం కూడా చేయట్లేదని అన్నారు. ప్రజలకు బహిరంగంగా ఇచ్చిన హామీ విషయంలోనే ఇలా ఉంటే ప్రజా సమస్యల విషయంలో ఇప్పుడున్న పార్టీలు ఏం పోరాటం చేస్తాయని ఆయన



ప్రశ్నించారు. అందుకే తాము నూతన పార్టీతో అణగారిన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలని, బీసీ ని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ఆల్ తెలుగు ప్రజాపార్టీ ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విభజన హామీలు, పోలవరం ప్రాజెక్ట్, రైల్వే జోన్ ఒకటి కాదు ఇలా ఎన్నో చుక్క వాగ్దానాలు చేశారని ఏ ఒక్కటీ నెరవేర్చింది లేదని, కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వానికి ప్రతిపక్షం, అధికార పక్షానికి మద్దత్తు తెలిపిన ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ మాత్రమే అని ఆయన ఆవేదన చెందారు. అయినా కూడా ఇప్పటి వరకు అధికారంలో ఉన్న రెండు పార్టీలు ఒక్కటంటే ఒక్కటి కూడా (మిగతా 2లో..)


# విద్యాసంస్థలలో అనాధలకు రెండు శాతం రిజర్వేషన్: సీతక్క



హైదరాబాద్ : అనాథ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. అనాథలమని అధైర్య పడవద్దంటూ వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల సీట్లలో అనాథలకు 2 శాతం రిజర్వేషన్ కల్పించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు మంత్రి సీతక్క బుధవారం ట్వీట్ చేశారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చూడాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాల పరిసరాల్లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. స్కూలు ఆవరణలోనే ప్రీ స్కూళ్ల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు స్థానిక మండలాల నుంచే పాలు సరఫరా చేయాలని సూచించారు. కాగా, అంతకు ముందు రోజు సీతక్క స్త్రీ ,శిశు సంక్షేమం శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో స్త్రీశిశు సంక్షేమ ముఖ్యకార్యదర్శి వాకాటి కరుణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీతక్క మాట్లాడుతూ, దత్తత నిబంధనలు క్లిష్టంగా ఉండడంతో చాలామంది పిల్లల దత్తతకు ముందుకు రావడం లేదన్నారు. నిబంధనలను సరళతరం చేసే అవకాశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. మహిళా ఉద్యోగస్తుల కోసం సిటీలు, జిల్లా కేంద్రాల్లో వసతి గృహాలను, ప్రతి జిల్లాలోనూ వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

# ఇరాన్‌లో భారీ పేలుళ్లు..

## 104 మంది దుర్మరణం



ఇరాన్‌లో జంట పేలుళు సంభవించాయి. ఈ ఘటనల్లో 104 మంది మృతిగా, 170 మంది తీవ్రంగా గాయడినట్లు ఇరాన్ స్థానిక మీడియా వెల్లడించింది. దివంగత ఇరాన్ జనరల్ ఖాసీం సులేమానీ సమాధి సమీపంలో ఈ పేలుళు జరిగాయి. శ్మశాన వాటికలో పేలుడు జరిగిన చోటుకు కొంతదూరంలో రెండు పరికరాలను గుర్తించారు. వాటి ఆధారంగా ఉగ్రవాదులు రిమోట్ కంట్రోల్‌ను ఉపయోగించి బాంబులను పేల్చారనే ప్రాథమిక అంచనాకు వచ్చారుఅయితే ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌లోని అత్యంత శక్తివంతమైన ఖుద్స్ ఫోర్స్‌కు ఖాసీం సులేమానీ నేతృత్వం వహించేవాడు. ఆయిన 2020లో అమెరికా జరిపిన వైమానికి దాడిలో మరణించారు. నేడు ఖాసీం సులేమానీ జయంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న సమయంలో నిమిషాల వ్యవధిలో వరసగా పేలుళ్లు జరిగాయి. ఖాసీం సులేమానీ జయంతి రోజే సమాధి వద్ద ఈ పేలుళ్లు జరగటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఈ పేలుళ్లకు ఉగ్రవాదులే కారణమని కెర్మాన్ ప్రావిన్స్ చెందిన అధికారులు తెలిపారు. మరోవైప మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు

# రేవంత్ తో అమర్ రాజా ఎండి గల్లా జయదేవ్ భేటి..

## గిగా ప్రాజెక్ట్ పై చర్చ



హైదరాబాద్: తెలంగాణలో పెట్టుబడులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమర్ రాజా కంపెనీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్ చర్చించారు. అమర రాజా ఎనర్జీ మొబిలిటీ (గతంలో అమర రాజా బ్యాటరీస్) రాష్ట్రంలోని దివిటిపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన 'గిగా ప్రాజెక్టు' నెలకొల్పుతోంది. ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై ఈరోజు డా. బి. ఆర్. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి , ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, గల్లా జయదేవ్ తో చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించే సహాయ సహకారాలపై సమావేశంలో ప్రస్తావించారు. అమర రాజా ఎనర్జీ మొబిలిటీ భారతదేశంలోని ప్రముఖ ఎనర్జీ స్టోరేజ్ , మొబిలిటీ ఎంటర్‌ప్రైజ్‌లలో ఒకటి. పారిశ్రామిక, ఆటోమోటివ్స్ రంగంలో ఉపయోగించే బ్యాటరీ తయారీదారులలో అతిపెద్ద కంపెనీ. పెరుగుతున్న ఎలక్ట్రిక్ మొబిలిటీ ,ఎనర్జీ స్టోరేజ్ మార్కెట్‌కు అనుగుణంగా అడ్వాన్స్డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో (మిగతా 2లో..)

# తెలంగాణలో 26 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ



హైదరాబాద్: తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారులు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. మొత్తం 26 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ శాంతి కుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా స్మితా సభర్వాల్, సాగు నీటి శాఖ కార్యదర్శిగా రాహుల్ బొజ్జాను నియమించారు.

ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా స్మితా సభర్వాల్, గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా మహేశ్ దత్ ఎక్కా,నీటిపారుదలశాఖ కార్యదర్శిగా రాహుల్ బొజ్జా,పురావస్తుశాఖ డైరెక్టర్‌గా భారతి హొలికేరి,ప్రణాళికాశాఖ ముఖ్య కార్యదర్శిగా అహ్మద్ నజీద్, జీఏడీ కార్యదర్శిగా ఎం.రఘునందన్‌రావు బీసీ సంక్షేమశాఖ ప్రధాన కార్యదర్శిగా బుర్రా వెంకటేశం,ఆయుష్ డైరెక్టర్‌గా ఎం.ప్రశాంతి, పంచాయతీరాజ్, ఆర్‌డీ కార్యదర్శిగా సందీప్ సుల్తానియా, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా కె.శశాంక, ఫైనాన్స్, ప్లానింగ్ ప్రత్యేక కార్యదర్శిగా కృష్ణభాస్కర్,జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా బి.ఎం.సంతోష్, నల్గొండ కలెక్టర్‌గా హరిచందన, సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా వల్లూరు క్రాంతి,మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా అద్వైత్ కుమార్ సింగ్,కార్మికశాఖ కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య, పాడి పరిశ్రమ అభివృద్ధి సమాఖ్య డైరెక్టర్‌గా చిట్టెం లక్ష్మి,పీసీబీ సభ్య కార్యదర్శిగా బుద్ధప్రకాశ్ టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీగా ఆర్.వి.కర్ణన్,మైనార్టీ గురుకులాల సొసైటీ కార్యదర్శిగా ఎ.ఎం.ఖానమ్,సీఎంవో జాయింట్ సెక్రటరీగా సంగీత సత్యనారాయణ,ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీగా శరత్ నియామకం,సీఎం ఓఎస్డీగా వేముల శ్రీనివాసులు,డి. దివ్య – ప్రజావాణి నోడల్ ఆఫీసర్, డైరెక్టర్ మున్సిపల్,మైనార్టీస్ సెక్రటరీగా అయేషా మస్రత్ ఖానమ్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌గా అభిలాష అభినవ్

# మూడు తీర్మానాలను ప్రతిపాదించిన రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: నాలుగు గంటల పాటు జరిగిన టీపీసీసీ కార్యవర్గ భేటీ మూడు తీర్మానాలు తీసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన వారికి గుర్తింపు.. తెలంగాణ నుంచి సోనియా పోటీ చేయాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించింది. మరోవైపు బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శల్ని ధీటుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు సీఎం రేవంత్. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తొలిసారి టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్తగా నియమితులైన ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జ్ దీపా దాస్‌మున్షీ, ఏఐసీసీ కార్యదర్శులు, మంత్రులతో పాటు డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి సోనియా గాంధీ పోటీ చేయాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి.. వారికి లోక్‌సభ ఎన్నికల తర్వాత సముచిత స్థానం కల్పించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు సీఎం రేవంత్. ప్రతి జిల్లాలో పార్టీ కార్యాలయాలకు ఎకరం స్థలం కేటాయించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. జోనల్ వ్యవస్థను సమీక్షించేందుకు ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ఎస్సీ కమిషన్ రద్దు చేసి, త్వరలో కొత్త కమిషన్ నియమిస్తామన్నారు సీఎం రేవంత్. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులైనా గడవక ముందే.. కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ పుస్తకాలు విడుదల చేయడంపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. జనవరి 8, 9న పార్లమెంట్ ఎన్నికలపై ఉమ్మడి జిల్లా నేతలతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. 11,12,13న పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ మంత్రులు, నేతలతో ఎన్నికలపై సమావేశమవుతారు. ఆ తర్వాత 14 నుంచి 4 రోజుల పాటు దావోస్ పర్యటనకు సీఎంతోపాటు మంత్రి శ్రీధర్ బాబు వెళ్లనున్నారు. ఈ టూర్ తర్వాత పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేపట్టనున్నారు సీఎం రేవంత్.

SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682
చింతలపూడి : 7660027675
పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

# ప్రజాపాలన దరఖాస్తు ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా చర్యలు: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జనవరి 2, ప్రజాపాలన : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం దరఖాస్తు ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ వెూతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, చెన్నూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిడాం దత్తులతో కలిసి ప్రత్యేక అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, తహశిల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా డిసెంబర్ 28, 2023 నుండి ఈ నెల 6వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 8 గం౦ఎల మధ్యాహ్నం 12 గం౦ఎల వరకు, మధ్యాహ్నం 2 గం౦ఎల నుండి సాయంత్రం 6గం౦ఎల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులకు దరఖాస్తు ఫారములు అందుబాటులో ఉంచాలని, గ్రామపంచాయతీలు / మున్సిపాలిటీలలో జనాభాకు అనుగుణంగా దరఖాస్తు ఫారములు సరఫరా చేయాలని, ప్రతి ఇంటికి దరఖాస్తుఫారములు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించే ప్రాంతాలలో ఖచ్చితంగా పాటించాలని, దరఖాస్తుఫారములు నింపడంలో ప్రజలకు అనుమానాలు నివృత్తి చేసేందుకు, తొలగించేందుకు హెల్ప్ డెస్క్ పని చేయాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరు పథకాల ఫలాలు పొందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని, రేషన్కార్డు మంజూరు కొరకు చేసుకునే ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా స్వీకరించాలని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణ కొరకు నియమించిన ప్రత్యేక అధికారులు వారి పరిధిలో కార్యక్రమంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్డెస్కు కౌంటర్లు, త్రాగునీరు, టెంట్లు, కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారీకేడ్ల ఏర్పాట్లను పరిశీలించాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించాలని, కార్యక్రమ నిర్వహణలో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు



అసిఫాబాద్ జిల్లా జనవరి 03 (ప్రజాపాలన,ప్రతినిధి) : మహాత్మా సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను జై భీమ్ సేవా ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జై భీమ్ సేవా అధ్యక్షుడు జాడి వినోద్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యక్షురాలు, గొప్ప సంఘసంస్కర్త అని, అన్నారు. అనంతరం గౌరవ అధ్యక్షుడు అశోక్ జాడే మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆమె జీవితాంతం సేవలు అందించారని అన్నారు. కార్యదర్శి సుధాకర్ దుర్గే మాట్లాడుతూ మహిళలకు విద్యాభ్యాసం అవకాశం కల్పింరని, రచయిత, గొప్ప మహనీయురాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం సభ్యులు, తేలి సంఘ సభ్యులు మారుతి, హనుమంతు, బిక్కు, జాడే కృష్ణాజీ, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసమే "ప్రజాపాలన" కార్యక్రమం



మధిర, బోనకల్ ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో బుధవారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమం లో భాగంగా ప్రజా అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ప్రజా పాలన సమావేశాలు నిర్వహిస్తుందని తాసిల్దార్ అనిశెట్టి పున్నమి చందర్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఆర్ డి ఏ డీపీఎం దుర్గయ్య హాజరై కార్యక్రమమును పర్యవేక్షించారు. ప్రజా పాలన 5 వ రోజు జరిగిన కార్యక్రమంను స్పెషలాఫీసర్ ,సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి లు ప్రజా పాలన కార్యక్రమంను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందుండి నడిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా అమలుపరచడానికి అర్హులైన ప్రజల నుండి ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తుల స్వీకరణ జనవరి 6 వరకు అన్ని గ్రామపంచాయతీ లో తీసుకుంటారని అన్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం గ్రామాలలో వార్డులలో ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహించి ఆరు గ్యారెంటీలకు సంబంధించి ప్రజల నుంచి వివిధ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదవారికి కూడా సంక్షేమ పథకాలు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం స్వయంగా ప్రజల ముంగిట్లోకి వచ్చిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఇందుకోసం కుటుంబాల నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు చేస్తే సరిపోతుందని వివరించారు. అన్ని పథకాలకు సంబంధించి ఒకే దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు . వివిధ కారణాలవల్ల గ్రామసభలో దరఖాస్తు చేసుకోలేని వారు తిరిగి గ్రామ కార్యదర్శికి దరఖాస్తు సమర్పించుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుదారులకు తప్పనిసరిగా రసీదు అందించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య సైదా నాయక్, తాసిల్దార్ అనిశెట్టి పున్నమ్ చందర్, ప్రజా పాలన స్పెషలాఫీసర్ వెంగమాంబ,గిర్థావర్ గుగులోతు లక్ష్మణ్, జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి దామళ్ళ కిరణ్, వివిధ శాఖల అధికారులు , గ్రామ పంచాయితీ కార్యదర్శులు, గ్రామ దీపికలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధి కి పాటుపడాలి

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**




కుత్బుల్లాపూర్, ( ప్రజాపాలన) : సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ పరిధిలోని రావి నారాయణరెడ్డి నగర్ (తూర్పు) వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన సభ్యులు బుధవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘాల ఎన్నికల్లో ఏకగ్రీవ ఎన్నిక అనేది అరుదు అని, కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమన్నారు. రావి నారాయణరెడ్డి నగర్ (తూర్పు) వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం నూతనంగా కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.నారాయణ, ప్రధాన కార్యదర్శి వి. హన్మంత్ నాయక్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదా అంశాన్ని ఎన్నికల్లో వాడుకుని వదిలేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర సమస్యలు తీర్చలేకపోయారన్నారు. మణిపూర్ లో ఒక మతంపై అంతగా హింసాకాండ జరుగుతుంటే స్త్రీలను వివస్త్రలను చేసి నడి బజార్లో తిప్పుతుంటే కల్లప్పగించి చూశారే తప్ప కనీస మానవత్వం కూడా చూపలేదు .వాళ్ళ ఓట్లతో లబ్ది పొందిన వారు కూడా మౌనంగా, కనీసం ఒక ఖండన కూడా చేయక పోగా అధికారంలో ఉన్న వారికే పార్లమెంట్ సాక్షిగా మద్దత్తు పలికిన ఈ పార్టీలు ప్రజా సమస్యల గురించి పోరాటం చేస్తామనడం దారుణం అన్నారు. కోడి కత్తి కేసులో దాడి చేసింది ఎవరో కనిపెట్టలేక పోవడం వల్లే ఒక ఎస్ సి యువకుడు జైల్లో నాలుగున్నర సంవత్సరాల నుండి మగ్గుతున్నాడు ఇవన్నీ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. అందుకే ఒక ప్రశ్నించే గొంతుకగా ప్రజల తరపున నిలబడడం కోసం ప్రజా గొంతుకై వెలుగెత్తు చాటడం కోసం ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రం అప్పుల పాలు కాకుండా ఉండేందుకు, అవినీతి రహిత పాలన అందించడం కోసం, అధికారం కేవలం రెండు కులాలకు మాత్రమే పరిమితం కాకుండా అందరికి దక్కాలన్న లక్ష్యంతోనే పార్టీని ఏర్పాటు చేశామన్నారు. సమన్యాయం కావాలంటూ అంబేద్కర్ చూపించిన బాటలో, ఆయన ఆశయాలతో ఆల్ తెలుగు ప్రజాపార్టీ అధికారంలోకి రావడం, బీసీ ని ముఖ్యమంత్రి చేయడం ఖాయం అని ఆయన తెలిపారు.

## రేవంత్ తో అమర్ రాజా ఎండి గల్లా జయదేవ్ భేటి..

(మొదటి పేజీ తరువాయి)

అమర రాజా గిగా కారిడార్ను ఏర్పాటు చేస్తోంది. దేశంలోనే పెద్దదైన అడ్వాన్స్ కెమిస్ట్రీ సెల్ , లిథియం-అయాన్ బ్యాటరీ తయరీ ఫ్యాక్టరీని ఇక్కడ నెలకొల్పుతోంది. తెలంగాణ న్యూ ఎనర్జీ పార్క్, బ్యాటరీ ప్యాక్ అసెంబ్లింగ్ యూనిట్, శంషాబాద్లోని ఇ-పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్స్ పేరుతో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ హబ్ ను ఏర్పాటు చేయనుంది. మొత్తం రూ. 9,500 కోట్ల పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో దాదాపు 4,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దాదాపు అదే సంఖ్యలో పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి పథంలో అమర రాజా కీలక భాగస్వామి అని అన్నారు. తెలంగాణలో ఆ కంపెనీ తలపెట్టిన పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం సహాయ సహకారాలను అందిస్తుందని భరోసా ఇచ్చారు. అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ గిగా ఫ్యాక్టరీ, బ్యాటరీ ప్యాక్ అసెంబ్లీ , ఇ పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్ల నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్లీన్ ఎనర్జీకి తెలంగాణ కట్టుబడి ఉందని, అడ్వాన్స్డ్ కెమిస్రీ సెల్ వంటి అధునాతన స్టోరేజీ టెక్నాలజీలకు, కొత్త పరిశ్రమల స్థాపనకు తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

## గురుకులాల్లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 03 (ప్రజాపాలన,ప్రతినిధి) : బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారిలో దాగివున్న ఇప్పుడు వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలలో 5వ తరగతిలో ప్రవేశం కొరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భావనం లోని కలెక్టర్ ఛాంబర్ లో సాంఘిక సంక్షేమ గురుకులాల అధికారులతో కలిసి ప్రవేశ పరీక్ష కు సంబంధిత గూడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్న గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశం కొరకు ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎంపిక చేయబడిన పరీక్ష కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా ఈ నెల 6వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఎంపికకు పాత జిల్లా ఒక యూనిట్ గా పరిగణించడం జరుగుతుందని, 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు. వివరాలకు హెల్ప్ లైన్ నెంబర్ 1800 425 45678 లో పనివేళలలో, ఆన్ లైన్ లో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకులాల ఆర్ సి ఓ స్వరూప రాణి, డి సి ఓ బాలరాజు, ప్రిన్సిపాళ్ళు సంధ్యారాణి, జ్యోతి, శ్రీనాథ్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ శివ పంచాయతన సహిత మార్కండేయ ఆలయ నూతన కమిటీ ఎన్నిక



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ) : జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కొండపై వెలసిన శ్రీశ్రీశ్రీ శివ పంచాయతన సహిత మార్కండేయ ఆలయంలో మునిపల్లి జనార్ధన్ అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీశ్రీశ్రీ శివ పంచాయతన సహిత మార్కండేయ ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ ఇన్చార్జులుగా గడ్డం జయరాములు, తౌట రాములు, దయా వెంకటేష్, అధ్యక్షులుగా భోగ రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్గా మాయ కోటి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా రుస్తుంపేట రవీందర్ బాబు, బోడగుట్టా రాము, ఎనుగంటి శ్రీనివాస్, కోశాధికారిగా కూచి రవికుమార్, చెడుదిపు వైకుంటం (సురేష్)లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పద్మశాలి సంఘం నేతలు పాల్గొని నూతన కమిటీని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘంనాయకులు తౌట నర్సింగ్ రావు, పల్లె దత్తాత్రేయ, నారా నరేందర్, సదాశివుడు, తౌట మల్లేష్, శ్రీశైలం, లింగం, ఎక్కల్ దేవ్ స్వామి, సి. హెచ్.ఎల్లయ్య, కాసం నాగేశ్వర్, బోడ రాజు, మహేష్, మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే అడుగు జాడలు అందరికీ ఆదర్శం: మంత్రి సీతక్క



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): సావిత్రి బాయి పూలే నాడు వేసిన విద్య పునాదులే నేడు మనకు ఆదర్శ అడుగుజాడలని మంత్రి ధనసరి సీతక్క అన్నారు. బుధవారం సోమాజీగూడ, ప్రెస్ క్లబ్ లో జరిగిన ఆదర్శ మహిళా ఉపాధ్యాయుల కు, తెలంగాణ ఉద్యమకారిణులకు, మహిళా పాత్రికేయులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ధనసరి సీతక్క మాట్లాడుతూ సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న మహిళలు ఇంకెన్నో విజయాలను సాధించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మహిళల్లో పోరాడే శక్తితో పాటు, సమస్యలను ఎదుర్కొనే శక్తి కూడా పెరగటం ఎంతో ఆహ్వానించదగ్గ పరిణామం అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసీ మాజీ చైర్మన్ బి.ఎస్.రాములు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే భారతీయ తొలి ఉపాధ్యాయురాలని 193 ఏళ్ళ తర్వాత కూడా ఆమె జయంతిని ఇంత గొప్ప స్థాయిలో జరుపుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన భారతీయ ఓబిసీ సమాఖ్య జాతీయ అధ్యక్షులు కే.కోటేశ్వర్ రావు మాట్లాడుతూ ఆదర్శ మహిళా ఉపాధ్యాయులకు, తెలంగాణ ఉద్యమకారిణులకు, మహిళా పాత్రికేయులకు, సామాజిక వేత్తలను పెద్ద ఎత్తున సన్మానించుకోవడం మనల్ని మనం సన్మానించుకున్నట్లేనని, ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా సుమారు డెబ్బై మంది మహిళలను సన్మానించామని ఆయన అన్నారు . భారత ఓబిసీ సమాఖ్య జాతీయ ప్రధానకార్యదర్శి, ప్రముఖ సీనియర్ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరావు మాట్లాడుతూ 193వ జయంతిని వైభవంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, కరోనా సమయంలో ఓ నాయకురాలిగా కాకుండా ఓ మహిళాగా సీతక్క చేసిన సేవలు చూసి దేశం యావత్తూ ఎంతో గర్వించిందని అన్నారు. అనంతరం సుమారు డెబ్బై మంది మహిళా ప్రముఖులను మంత్రి సీతక్క ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో భారతీయ ఓబిసీ సమాఖ్య తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ సాయిరమ్య, అంబు రాథోడ్, వెంకటేశ్వర్లు, రాగుల శ్రవణ్ కుమార్, ఆల్ ఇండియా మహిళ రిజర్వేషన్ పై పోరాటం చేస్తున్న మహారాష్ట్ర నుండి సింపల్ తై రాథోడ్, జోగినీ నిర్మూలన పోరాట నాయకురాలు హజమ్మా, ఓఎంఐఎఫ్ అర్గనేజేసన్ ఎంజిలా డెవిస్, ఓబిసీ భాగ్యలక్ష్మి, తెలంగాణ విద్యావంతుల వేదిక సభ్యురాలు రాజేశ్వరి, ఓబిసీ మైనార్టీ మహిళా విభాగం సభ్యులు నజియా సికిందర్, దక్షిణాది రాష్ట్రాల మహిళా కన్వీనర్ రోజా నేత పాల్గొన్నారు.

## మహిళలు సమస్యలపై నిర్భయంగా సంప్రదించాలి

**జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 03 (ప్రజా పాలన,ప్రతినిధి) : మహిళలు, యువతులు, ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహిళ సంరక్షణ కోసం షీ టీం, యాంటీ ఉమెన్, ట్రాఫికింగ్ టీం లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినిలు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడద్దని, ధైర్యంగా ముందుకు వచ్చిఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల,విద్యార్థులకు ర్యాగింగ్, ఈవితీజింగ్, పోస్కో, అవగాహన కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించామన్నారు. చిన్నపిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ ప్రతిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన పేస్ బుక్, వాట్సాప్, వినియోగాలలో చాలా జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670564, లేదా దయాల్ 100కు సమాచారం అందించాలని అన్నారు.

## అభయ హస్తం ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి: మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత



మధిర జనవరి 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డ్ లో మండల పరిషత్ పాఠశాల నందు వార్డ్ కౌన్సిలర్ కర్నాటి భారతి ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమమును ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత ఐదు గ్యారెంటీ పథకాలకి సంబంధించి అర్హులైన పేదల నుండి ఒకే దరఖాస్తు ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది, కావున 3 వ వార్డు ప్రజలు ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోగలరని తెలిపారుఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రమాదేవి,మునిసిపల్ మేనేజర్ ఆర్ ఏ వన్ రాము ,వార్డ్ ఆఫీసర్స్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో 17వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించిన తహసిల్దార్ వెంకటేశ్వర్లు




మధిర జనవరి 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డ్ లో సాయిబాబా గుడి పక్కన వీధిలో కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు తలుపుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమమును ప్రారంభించిన తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత ఐదు గ్యారెంటీ పథకాలకి సంబంధించి అర్హులైన పేదల నుండి ఒకే దరఖాస్తు ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది, కావున 3 వ వార్డు ప్రజలు ఈ కార్యక్రమమును సద్విని యోగం చేసుకోగలరని తెలిపారుఈ కార్యక్రమంలో 15 వార్డు కౌన్సిలర్ కోన దని కుమార్ ఎర్రగుంట రమేష్ బాలరాజు జాంగిర్, నల్లబోతుల శ్రీనివాస రావు వార్డ్ ఆఫీసర్స్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గూడెల్లి వైకుంఠం సేవలు మరువలేనివి: మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు



మధిర జనవరి 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గూడెల్లి వైకుంఠం సేవలు మరువలేనివని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు అన్నారు బుధవారం మున్సిపాలిటీలో జరిగిన గూడెల్లి వైకుంఠం చిత్రపటానికి పూలమాలలు వేసిఘననివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు గూడేల్లి నాగరాజుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోనా ధని కుమార్ దారా బాలరాజు, షేక్ జహంగీర్, యన్నం కోటేశ్వరావు, ఎర్రగుంట రమేష్, గుండె మెడ బాలాజీ, సిద్ధంశెట్టి సందీప్, బిట్రా ఉద్దండయ్య, కోట డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతల వితరణ



మేడిపల్లి, జనవరి 3 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతల వితరణ పవిత్రమైన కార్యాన్ని 25వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి నివాసంలో మంగళహారతులతో అందించి,అనంతరం డివిజన్ కాలనీ పెద్దలు,మహిళలు,కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పవిత్రమైన అయోధ్య శ్రీరామ అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు.తమకు ఇచ్చిన అక్షింతలను తమ పూజ మందిరంలో పెట్టి పూజించాలని కార్పొరేటర్ కోరారు.

# సౌత్ లో బలానికి కమల వ్యూహాలు

బీజేపీ అంటే ఉత్తరాది పార్టీ అనే ముద్ర పడిపోయింది. మొన్నటి ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ అదే తేలింది. అందుకే, దక్షిణాది నుంచి పోటీ చేయాలనే ప్రతిపాదనకు ఆర్ఎస్ఎస్ కూడా అంగీకరించినట్లు చెబుతున్నారు. అందుకు తమిళనాడునే ఎంచుకునే అవకాశం కనిపిస్తోంది. పార్లమెంట్ కొత్త భవనంలో ప్రధాని మోదీ ఓ రాజదండాన్ని పట్టుకొచ్చి పెట్టారు. అది చోళరాజ వంశీయుల చరిత్రకు అద్దం పట్టే రాజదండం. వారణాసిలో తమిళ-కాశీ సంఘం ఉత్సవాలు జరిగాయి. మామూలుగా కాదు.. నెల రోజులపాటు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని. వారణాసి.. ప్రస్తుతం ప్రధాని మోదీ నియోజకవర్గం. మొన్నామధ్య తమిళనాడులో పర్యటించిన హోంమంత్రి అమిత్ షా.. ఓ కీలక వ్యాఖ్య చేశారు. ఏదో ఒక రోజు భారత ప్రధానిగా తమిళుడిని చూడాలని ఉందని కామెంట్ చేశారు. ఇవన్నీ ఏం చెబుతున్నాయి? ఏ సిగ్నల్స్ పంపుతున్నాయి? వీటన్నింటిని డీకోడ్ చేస్తే తేలేది ఒక్కేట. ఈసారి దక్షిణాది నుంచి ప్రధాని మోదీ పోటీ చేయాలను కుంటున్నారని. దక్షిణాదిపై, అందులోనూ తమిళనాడుపై ప్రధాని మోదీ ఫోకస్ ఇప్పటిది కాదు.. కొన్నాళ్ల నుంచే ఉందని ఈ చర్యలన్నీ చెబుతున్నాయి. అంటే, చాలా ప్లాన్డ్‌గా తమిళ నాడుకు సంబంధిం చిన వ్యవహారాలు చేస్తూ వస్తోంది బీజేపీ. ఈమధ్య తమిళనాడుకు ఎక్కువగా వస్తున్న ప్రధాని.. వీలైనప్పుడల్లా తమిళంలో మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. పైగా తమిళ ప్రధాని అనే అమిత్‌షా మాటలకు మరో అర్థాన్ని వెతుకుతున్నారు. మోదీ




ఈసారి తమిళనాడు నుంచి పోటీ చేయబోతున్నారని, అక్కడ ఎంపీగా గెలిస్తే తమిళనాడు ఎంపీనే పీఎం అయినట్టు, తమిళుడే ప్రధాని అయ్యారనే ఫీలింగ్ ఉంటుందని చెబుతున్నారు. ఈ యాంగిల్ అసలు ఎవరూ ఊహించనిది కూడాసరే.. తమిళనాడు నుంచే పోటీ చేయాలనుకుంటే ఏ నియోజకవర్గం ఎంచుకుంటారు? రామేశ్వర క్షేత్రం ఉన్న రామనాథపురం నుంచి లోక్‌సభకు పోటీచేయొచ్చనేది బీజేపీలో జరుగుతున్న ప్రచారం. ఇప్పటికే, కాశీ ఎంపీగా ఉన్నారు. కాశీ-రామేశ్వరం మధ్య ఎలాంటి బాండింగ్ ఉంటుందో అందరికీ తెలుసు. అందుకే, ఈ నియోజక వర్గం ఎం చుకోబో తున్నారని చెబుతున్నారు. పైగా రామేశ్వరం నుంచి పోటీ చేస్తే బీజేపీకి మంచి జోష్ వస్తుంది. కాశీ-రామేశ్వరం, రాముడి సెంటిమెంట్ బాగా పనిచేస్తుంది. పైగా దక్షిణాదిన ఈ ప్రభావం చాలా ఎక్కువగా కనిపిస్తుందంటున్నారు. అయితే, రామనాథపురంలో ముస్లింలు ఎక్కువగా ఉంటారు. బీజేపీ అంతర్గతంగా చేసిన ఓ సర్వేలో.. రామనాథపురంలో బీజేపీకి ఆశించిన స్థాయిలో బలం లేదని తేలింది. మరీ ముఖ్యంగా బూత్ లెవెల్ నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీకి లీడర్‌షిప్ లేకపోవడం అతిపెద్ద సమస్యగా చెబుతున్నారు. పైగా రామనాథపురం నుంచి ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీకి చెందిన నేత ఎంపీగా ఉన్నారు. ఈ పార్టీకి డీఎంకే సపోర్ట్ చేస్తోంది. సో, రామనాథపురం అంత ఈజీ కాదన్న ప్రచారం జరుగుతోంది.రామేశ్వరం కాకపోయినా.. తమిళనాడులోనే మోదీకి మరో రెండు ఆప్షన్స్ ఉన్నాయి. ఒకటి కన్యాకుమారి, మరొకటి కోయంబత్తూర్. ఆల్రెడీ.. కన్యాకు మారి ఎంపీ పొన్ రాధాకృష్ణన్, కోయంబత్తూర్ ఎంపీ సీపీ రాధాకృష్ణన్ బీజేపీ నుంచి గెలిచిన ఎంపీలే. 2019 ఎన్నికల్లో ఈ రెండు స్థానాలను గెలిచింది బీజేపీ. దీంతో ఈ రెండిట్లో ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేస్తే.. కచ్చితంగా గెలుస్తారనే రిపోర్ట్స్ అందాయి. దక్షిణాది అంటే తమిళనాడు ఒక్కటే కాదు.. మొత్తం ఐదు రాష్ట్రాలు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, కేరళ కూడా ఉన్నాయి. తెలంగాణలో మోదీ పోటీ చేస్తే.. గెలవగలిగే స్థానాలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా మల్కాజిగిరి, మహబూబ్‌నగర్ లాంటి స్థానాలున్నాయి. అయితే, ఈ లిస్టులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నియోజకవర్గం సికింద్రాబాద్ కూడా వినిపిస్తోంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే విశాఖపట్నం కనిపిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో పోటీ చేస్తే మోదీ గెలుపు ఖాయమే. కాకపోతే, పోటీ చేసేందుకు మరిన్ని ఆప్షన్స్ వెతుకుతున్నారు. కర్నాటకలో బీజేపీకి బలం ఉంది. ఈమధ్య జేడీఎస్‌తోనూ పొత్తు పెట్టుకుంది. కాకపోతే, గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత కర్నాటక నుంచి పోటీ చేయాలన్న ప్లాన్ మారిందని చెబుతున్నారు. ఇక మిగిలింది కేరళ మాత్రమే. బీజేపీ చేసిన సర్వేల్లో కేరళలో పోటీ అంత ఈజీ కాదని తేలింది. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్నాటకలో గెలుపు సాధ్యమైనంత తేలిగ్గా కేరళలో ఉండదని చెబుతున్నారు. అందుకే, కేరళను ఇప్పుడప్పుడే టచ్ చేయకపో వచ్చంటున్నారు.ప్రధాని మోదీ దక్షిణాది నుంచి పోటీ ఎందుకు? సింపుల్.. వచ్చే ఎన్నికల్లో 400 ప్లస్ సీట్లు సాధిం చాలను కుంటోంది బీజేపీ. ఇది సాధ్యం కావాలంటే దక్షిణాదిన ఎక్కువ సీట్లు గెలవాల్సిందే. పైగా సౌత్‌లో బీజేపీ చాలా బలహీనంగా కనిపిస్తోంది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ పార్టీలదే బలం. కర్నాటకలో కాంగ్రెస్, కేరళలో లెఫ్ట్ బలంగా ఉన్నాయి. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు బలం ఎక్కువే. అంటే.. ఐదు రాష్ట్రాల్లో ఏ ఒక్క స్టేట్‌లోనూ పట్టు చిక్కడం లేదు బీజేపీకి. అందుకే, ఈసారి దక్షిణాది నుంచే కనీసం వంద సీట్లు గెలవాలనే ప్లాన్‌లో ఉంది. ఒకవేళ, ఉత్తరాదిన సీట్లు తగ్గినా.. వాటిని సౌత్ స్టేట్స్ నుంచి కవర్ చేసుకోవచ్చనేది మరో ప్లాన్. 2019 ఎన్నికల్లో బీజేపీ గెలిచిన 303 సీట్లలో.. దక్షిణాది నుంచి ఉన్నవి కేవలం 29 సీట్లు మాత్రమే.కర్నాటక తప్ప ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి ఆశించిన ఫలితాలు రాలేదు. పైగా బీజేపీకి మిత్రులు దూరం అవుతున్నారు. ఎన్డీయే కూటమి నుంచి అన్నాడీఎంకే వెళ్లిపోయింది. అందుకే, తెలంగాణ, కేరళ, లేదా తమిళనాడులో పోటీకి ప్రయత్నిస్తున్నారు ప్రధాని మోదీ. బీజేపీ టెంపుల్ పాలిటిక్స్ కూడా ఇందులో భాగమేనంటున్నారు. అయోధ్య రామాలయంతో ఓ ఇమేజ్ బిల్డప్ చేయాల నుకుంటున్నారు. పైగా రామేశ్వరానికి రాముడికి ఉన్న బంధం యుగాల నాటిది. దాన్నే ఓట్లుగా మలుచుకోవాల నుకుంటోంది బీజేపీ. అటు కేరళలో శబరిమల భక్తులకు సౌకర్యా లు కల్పించకపోవడాన్ని కూడా బీజేపీనే హైలెట్ చేస్తోందిసౌత్‌లో నేరుగా ప్రధాని మోదీ పోటీ చేస్తే.. ఈ ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఏమాత్రం ఓటింగ్ శాతం లేని తమిళనాడు లాంటి రాష్ట్రాల నుంచి పోటీ చేస్తే.. మొత్తం దక్షిణాదిలోనే బీజేపీకి ఊపు తీసుకురావచ్చన్నది ప్లాన్. మరి ఈ ప్రణాళిక ఎంత వరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

## మున్సిపాలిటీలోఅయోధ్య రాములవారి అక్షింతలతో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



మధిర జనవరి 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ నుండి బాల రాముడి దగ్గర పూజింపబడిన అక్షింతలతో శోభాయాత్ర చేపట్టిన భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామిమదిర వారి దేవాలయం నుండి ఆధ్యాత్మిక సంస్థల ద్వారా బాల రాముడు దగ్గర పూజింపబడిన అక్షింతలు భక్తులు పట్టణ పురవీధులలో శోభాయాత్ర నిర్వహించినారుఈ సందర్భంగా అక్షింతలు పంపిణీలో భాగంగా కలశం తల పైన పెట్టుకుని భక్తులు, ప్రతి ఇంటి గడపకు వచ్చి అక్షింతలు పంపిణీ చేస్తారు ఇచ్చిన అక్షింతలు దైవ మందిరంలో పెట్టి పూజించి జనవరి 22 స్వామి వారి ప్రాణ ప్రతిష్ట రోజున సాయంత్రం ఐదు దీపాలు వెలిగించి రెండు దేవుని మందిరంలో, రెండు కుడి, ఎడమగడపకు, ఒకటి తులసికోటలో పెట్టి భక్తితో పూజించి అక్షింతలు తలమీద స్వీకరించాలని ఇది మన స్వాభిమానం, దేశ ప్రతిష్ట, జాతి గౌరవం, పెంపొందించేలా ప్రతి ఒక్కరు స్వీకరించాలని తెలిపారుఈ కార్యక్ర మంలో భక్తులు మాదిరాజు దుర్గాప్రసాద్ వనం వెంకట వరప్రసాద్ మదిర రామాలయం చైర్మన్ పల్లపోతు ప్రసాదరావు, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండప అధ్యక్షుడు కురువెళ్ళ కృష్ణ ,పాపట్ల రమేష్,



కుంచెం కృష్ణారావు, సిరివేలు సాంబశివరావు, శివరాజు శ్రీనివాసరావు, వెచ్చ రంగారావు, కురువెళ్ళ లక్ష్మి కుమారి, మేళ్లచెరువు రాధా, మిట్టపల్లి పద్మ, దాచేపల్లి మణి ,బాబ్లు, కాజా శ్రీనివాసరావు, పద్ధతి సురేష్, భక్తులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం..

**బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 03 (ప్రజాపాలన,ప్రతినిధి) : సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రూప్నర్ రమేష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో సంఘం నాయకులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యక్షురాలు సావిత్రిబాయి అని, మహిళల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కోట వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, యువజన సంఘం అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, రైతు సంఘం అధ్యక్షుడు వైరగాడే మారుతి పటేల్, ప్రశాంత్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు మానసికంగా దృఢంగా ఉండాలి

**తోటి మహిళను చైతన్య పరచడమే మహిళల లక్ష్యం కావాలి.**

**మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉపనిషద్వానీ**

**జిల్లాలో ఘనంగా సావిత్రి భాయి పూలే 194వ జయంతి వేడుకలు.**



మంచిర్యాల బ్యూరో, జనవరి 03, ప్రజాపాలన.మహిళలు మానసికంగా దృఢంగా ఉండాలని, తోటి మహిళను చైతన్య పరచడమే మహిళల లక్ష్యం కావాలని మంచిర్యాల జిల్లా కోర్టు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉపనిషద్వానీఅన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకుని జిల్లాలో బీసీ సంఘాల నాయకులు వేరువేరుగా ఉత్సవాలను నిర్వహించారు. వివిధ సేవా రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను గుర్తించి ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగాతెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని సాయి చంద్ర ఫంక్షన్ హాల్లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే అవార్డ్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కోర్టు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉపనిషద్వానీ పాల్గొన్నారు. అవార్డ్స్ గ్రహీతలను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత విద్యాభ్యాసంతో సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడుస్తూ ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మునిసిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య,, బిసి సీనియర్ మహిళా నాయకురాలు అత్తి సరోజ, ప్రముఖ మహిళా వైద్యులు జ్యోతి, చుంచు రాధిక, అడ్వకేట్ పద్మ, కౌన్సిలర్లు మెరుగు మహేశ్వరి, బండి పద్మ టెంపుల్ ఈవో అనూష, బీసీ సీనియర్ నాయకులు నీలి శ్రీనివాస్, లతోపాటుగా జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్, మహిళా కన్వీనర్ కూచి సుమలత పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రక్తదానం**

జిల్లా కేంద్రంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల స్త్రీల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప మహిళ సావిత్రి సావిత్రిబాయి పూలే అని, స్త్రీల విద్య కోసం అనేక పాఠశాలలు నెలకొల్పి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దడమే కాకుండా సతీ సహగమనం లాంటి దురాచారాలను రూపు మపడనికి కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ కే సల్మాన్,బచ్చలి ప్రవీణ్, పూరేళ్ళ నితీష్, బచ్చలి అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 04, జనవరి 2024

## రామమందిరం సరే, రామరాజ్యం ఎక్కడ?

బాబ్రీ మసీదు కట్టడం నేలమట్టం కావడాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. ఈ సంఘటన సంభవించిన డిసెంబర్ 6, 1992 ముందు రోజు రామజన్మభూమి మీడియా సెంటర్ డైరెక్టర్ రమాశంకర్ అగ్నిహోత్రిని కలిసినప్పుడు ఆ కట్టడాన్ని కూల్చివేయనున్నారని ఆయన సూచన ప్రాయంగానైనా వెల్లడించలేదు (అగ్నిహోత్రి సాధారణ వ్యక్తి కాదు. ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ ఆర్ఎస్ సుదర్శన్‌ను స్వయం సేవక్‌గా మార్చిన వ్యక్తి) ఆ మరునాడు అద్వాణీ, మురళీ మనోహర్ జోషి, ఉమాభారతి, వినయ్ కతియార్, సాధ్వీ రితంబర తదితరులు ఉద్వేగపూరితంగా, ఉద్రిక్తభరితంగా ప్రసంగాలు చేస్తుండగా కరసేవకులు బాబ్రీ కట్టడాన్ని కూల్చివేశారు. గుమ్మటాలపై ఎక్కినవారు వాటిని కూలుస్తూనే తాము కూడా శిథిలాలతో పాటూ నేల కూలిపోతున్నా ఆ భావోద్వేగంలో వారు లెక్కచేయలేదు. ఆ కట్టడం కూల్చివేసిన స్థలంలోనే మూడు దశాబ్దాల తర్వాత శ్రీరాముడి మందిరాన్ని ప్రారంభిస్తారని నాడు ఎవరనుకున్నారు? ఆ బీభత్స దృశ్యాలూ ఇంకా కళ్లముందు కదలాడుతున్నాయి. దేశ ప్రజలకు ఇవాళ అయోధ్యలో శ్రీరాముడి మందిరం మాత్రమే కనపడవచ్చు. కాని దాని వెనుక ఉన్న చరిత్ర, ఆ చరిత్రలో జరిగిన విధ్వంసం, వందలాది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం గురించి ఇప్పుడెక్కడా చర్చ జరగడం లేదు. రామమందిరంకోసం నాడు బీజేపీ నేత అద్వాణీ రథ యాత్ర జరిపారు. ఈ రథయాత్ర మూలంగా బీజేపీ రాజకీయంగా బలపడింది. 1989 ఎన్నికలతో పోలిస్తే 1991లో బీజేపీ దేశ వ్యాప్తంగా తన ఓట్ల శాతాన్ని రెట్టింపు చేసుకున్నది. పార్లమెంట్‌లో రెండవ అతిపెద్ద పార్టీగా ఎదిగింది. ఇవాళ అదే రామమందిరం నిర్మాణం ఘనతను తనకు ఆపాదించుకున్న నరేంద్రమోదీ ఈ మందిరం ఆధారంగా 2024లో మూడోసారి గెలిచేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. శ్రీరాముడు, రామమందిరం బీజేపీ రాజకీయ ఎజెండా మాత్రమేనని ఇవాళ అందరికీ తెలుసు. రామమందిరాన్ని నిర్మించింది ట్రస్ట్ అయితే దాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని బీజేపీ ఎందుకు భావిస్తోంది? రథయాత్ర ప్రారంభించి, బాబ్రీ మసీదు కూల్చివేతను ప్రత్యక్షంగా తిలకించిన అద్వాణీకి ఇవాళ ఈ మందిర ప్రారంభోత్సవ ఘట్టంలో ఎక్కడా ప్రాధాన్యత లభించడం లేదు. ప్రధాని మోదీయే ఆ మందిరాన్ని ప్రారంభిస్తున్నారు. మందిర నిర్మాణాన్ని దేశ చరిత్రలో ఒక బృహత్తర ఘట్టంగా జరుగుతోన్న ప్రచారానికి ఆయనే సారథ్యం వహిస్తున్నారు. గత వారం బీజేపీ పదాధికారుల సమావేశంలో ఆలయ ప్రారంభోత్సవమే ప్రధాన ఎజెండాగా చర్చించారు. ఈ ఆలయ నిర్మాణంలో బీజేపీ ఎలాంటి కీలక పాత్ర పోషించిందీ ఇంటింటికి వెళ్లి వివరించమని మోదీ ఆదేశించారు. రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఆ రోజు ప్రతి భారతీయుడి ఇంటిలో మరో దీపావళి జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం మళ్లీ పదాధికారుల సమావేశాన్ని నిర్వహించి జనవరి 22 తర్వాత అయోధ్యలో రామమందిర ప్రారంభం తర్వాత పెద్ద ఎత్తున మందిర్ దర్శన్ అభియాన్‌ను ఎలా కొనసాగించాలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా నిర్ణయించారు. మందిర ప్రారంభాన్ని దేశమంతటా ప్రత్యక్ష ప్రసారం ద్వారా కోట్లాది ప్రజలు తిలకించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి కనీసం రెండున్నర కోట్లమందిని అయోధ్యకు రప్పించి దర్శనం చేయించేందుకు సన్నాహాలు పూర్తయ్యాయి. ఒకప్పుడు మతాన్ని రాజకీయాలకు ఉపయోగించుకోవడంపై దేశంలో అభ్యంతరాలు వ్యక్తమయ్యేవి. రాను రానూ మతాన్ని ఉపయోగించుకోవడం సర్వసాధారణమైపోయింది. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి స్వయంగా 'జై బజరంగ్ బలీ' అని నినాదాలు చేశారు. అధికారంలో ఉన్న పార్టీ బాహాటంగా మతాన్ని ఉపయోగించుకునేందుకు రామమందిర ప్రారంభం ఇప్పుడు స్పష్టంగా ఉపయోగపడుతోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో పుల్వామా, బాలాకోట్ మోదీకి ఆయుధాలుగా మారితే ఈ లోక్‌సభ ఎన్నికల్లో రామమందిరం ప్రధానాస్త్రంగా ఉపయోగపడుతుందనడంలో సందేహం లేదు. ప్రజల్లో నెలకొన్న భక్తి విశ్వాసాలను ఒక రాజకీయ పార్టీ తన ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం ఎంతవరకు సబబు? ఇది ప్రజాస్వామ్యంలో సరైనదేనా? దీనిపై న్యాయస్థానాలు కానీ, ఎన్నికల కమిషన్ కానీ కలుగచేసుకునే అవకాశాలు లేవా? అయినా ఇవాళ వ్యవస్థలు స్వతంత్రంగా, విచక్షణాయుతంగా నిర్ణయం తీసుకునే పరిస్థితి ఎక్కడిది? బాల్యంలో ఆంజనేయుడి విగ్రహం చుట్టూ ప్రదక్షిణలు చేసేవారం. హనుమంతుడి కథలు విని నడుముకు తోకలాగా ఏదో గుడ్డ తగిలించుకుని ఆడుకునేవారం. రాముడిలా చీపురుపుల్లలతో బాణాలు వేసేవారం. ఎన్టీఆర్ శ్రీరాముడి వేషంతో రాక్షసులను వధిస్తుంటే ఉత్కంఠతో చూసేవారం. సీతారామకల్యాణం సినిమా టిక్కెట్లకోసం కిక్కిరిసిన లైన్లలో నిలుచున్న దృశ్యం ఇంకా గుర్తుంది. లైబ్రరీలో బాలల బొమ్మల రామాయణం ఆసక్తిగా చదువుకునేవారం. పెద్దలు రామకోటి రాస్తుంటే చూసేవారం. శ్రీరామ నీవే కలవు అన్న అక్షరాలతో అమ్మ నాడు రాసిన ఉత్తరాలు ఇంకా ఉన్నాయి. కాని నాడెవరూ శ్రీరాముడిని రాజకీయాలకు ఉపయోగించుకోలేదు. సీత అగ్నిప్రవేశం, శంబూక వధ లాంటిపై ప్రశ్నలు రేగినప్పటికీ ఒక కథగా రామాయణం ఎప్పుడూ ఆసక్తిగానే ఉంటుంది. విన్నంతవరకూ, చదివినంతవరకూ శ్రీరాముడు స్థితప్రజ్ఞుడు. సత్యవాక్పరిపాలకుడు. మర్యాద పురుషోత్తముడు. 'విభీషణుడు శరణు కోరితే మీరు అతడికి లంకనే ఇచ్చేశారు. రావణుడు కూడా లొంగిపోయి ఉంటే ఏం చేసేవారు?' అని రాముడిని సుగ్రీవుడు అడుగుతాడు. 'రావణుడే కనుక లొంగిపోతే అతడికి అయోధ్యను కానుకగా ఇచ్చి నా సోదరులతో కలిసి అడవుల్లో నివసించేవాడిని' అని రాముడు జవాబిస్తాడు. నాటి రాముడు అధికారానికి, పదవులకు అతీతుడు. తృణప్రాయంగా పదవిని వదులుకున్నవాడు. కాని రాముడిని రాజకీయాలకు ఉపయోగించుకుంటున్న నేటి బీజేపీ నేతలు ఎటువంటివారు? రామరాజ్యం సుపరిపాలనకు సంకేతం అంటారు. రాముడు వేలాది సంవత్సరాల పాటు చేసిన పాలనలో వృద్ధులు యువకులకు అంత్యక్రియలు జరపాల్సిన అవసరం లేదు అని వాల్మీకి యుద్ధకాండలో రామరాజ్యాన్ని వర్ణించాడు. అంటే అకాల మరణాలు ఉండేవి కావని అర్థం. రామరాజ్యం ఎలా ఉండేది? సామాజిక సామరస్యం, న్యాయం వెల్లివిరిసేవి. ఎలాంటి రోగాలు, బాధలు లేకుండా ప్రజలు జీవించేవారు. అసలు ప్రజలు దాన ధర్మాలపై ఆధారపడాల్సిన దుస్థితి ఉండేది కాదు. అందరూ సమాన హక్కులతో జీవించేవారు. అందరూ విద్యావంతులై ఉండేవారు.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# తెలుగు రాష్ట్రాల్లో ఒకే ఒక్కడు!



ఉభయ తెలుగు రాష్ట్రాల్లో, ఉభయ కమ్యూనిస్టు పార్టీల నుంచి అసెంబ్లీలో అడుగుపెట్టిన ఒకే ఒక్కడు కూనంనేని సాంబశివరావు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని కొత్తగూడెం నుంచి ఎన్నికల్లో సాధించిన విజయం ఘనమైనది. మాజీ ముఖ్యమంత్రి కుమారుడు, మరో మాజీ మంత్రి, ఇంకా ఇతరులపైన ఈయన 27వేల పైచిలుకు భారీ మెజారిటీతో నెగ్గారు. కొత్తగూడెం నియోజకవర్గం ఏర్పడిన దగ్గర నుంచి జరిగిన ఎన్నికలలో ఇదే అత్యధిక మెజారిటీ.కూనంనేని ప్రజల కోసం ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొన్నారు. టాడా లాంటి నిరంకుశ కేసులతో సైతం జైలుపాలు అయ్యారు. పోలీసు కాల్పులను కూడా ఎదుర్కొన్నారు. మూడు పర్యాయాలు వరంగల్ సెంట్రల్ జైళ్లలో నెలల తరబడి ఉన్నారు. ఆయన నిత్యం ప్రజల వెంటే ఉన్నారు. కొత్తగూడెంలో అనేక కాలనీలను నిర్మించి వేలాదిమందికి ఇంటి సౌకర్యం కల్పించారు. దాదాపు 35 నుంచి 40 అసంఘటితరంగ కార్మికుల సంఘాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల రంగంలో కమ్యూనిస్టులు కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్, ఇతర పార్టీల పొత్తుతోపాటు పైన పేర్కొన్న అన్ని వర్గాల ప్రజల మద్దతుతో విజేతగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన 2014 ఎన్నికల్లోను, తర్వాత 2018 ఎన్నికల్లోనూ అసలు అసెంబ్లీలో ప్రాతినిధ్యమే లేని పరిస్థితి నుంచి ఇప్పుడు కాంగ్రెస్‌తో పొత్తుతో ఒకే ఒక్క సీటును సీపీఐ దక్కించుకున్నది. ఈ ఎన్నికల్లో సీపీఎం ఎవరితోను పొత్తు పెట్టుకోక ఒంటరిగా 19 నియోజక వర్గాల్లో పోటీ చేసి అన్నింటిలో డిపాజిట్లు కోల్పోయింది. మునుగోడు ఉపఎన్నికల్లో వారి మద్దతు తీసుకుని, ఆ తర్వాత వదిలేసి, కమ్యూనిస్టు పార్టీల పని అయిపోయిందని, వారు ప్రజల్లో లేరని హేళన చేసిన బీఆర్ఎస్ ఈ రోజు రాష్ట్రంలో అధికారం కోల్పోడానికి కారణం కొంతవరకూ కమ్యూనిస్టులే అంటే అతిశయోక్తి కాదు! కమ్యూనిస్ట్ పార్టీల ఆస్తిత్వాన్ని సవాల్ చేసినవారు కుప్పకూలిన దాఖలాలు కోకొల్లలు. కూనంనేని సాంబశివరావు ఒక్కడే అయినా, ఆయన నాలుగు కోట్ల ప్రజానీకం గొంతుగా ఉంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ఒకసారి సాంబశివరావు కొత్తగూడెం నుంచి శాసనసభకు వెళ్లారు. ఆయన గతంలో ఆనాటి విశాలాంధ్ర సంపాదకులు రాఘవాచారి శిక్షణలో జర్నలిజం ఓనమాలు నేర్చుకున్నారు. శాసనసభ్యులుగా ఉన్న కాలంలో లక్షా నలభై వేల ఎకరాల కుంభకోణాన్ని వెలుగులోకి తీసుకొచ్చి బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కోసం శాసనసభ లోపలా బయటా పెద్ద యెత్తున పోరాటం చేశారు. అసెంబ్లీలో సోంపేట కాల్పులకు వ్యతిరేకంగా, తెలంగాణ ఉద్యమ సమయంలో ట్యాంక్?బండ్ పైన విగ్రహాల కూల్చివేతకు వ్యతిరేకంగా, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన పాత్ర వహిస్తూనే విశ్లేషణాత్మకంగా చేసిన ప్రసంగాలు ఇప్పటికీ గుర్తుంటాయి. సింగరేణి బొగ్గుగని కార్మికుల హక్కు కోసం పోరాడి వారి కోసం జైళ్లకు వెళ్ళిన నేతగా ఆయన కార్మికుల అభిమానాన్ని పొందారు. తెలంగాణ సాయుధ పోరాట ఘన చరిత్రకు వారసులుగా ఉన్న కమ్యూనిస్టులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మరింత బలంగా పురోగమిస్తారని అందరూ భావించారు. మొదటి ఎన్నికల్లో ఉభయ కమ్యూనిస్టులకు చెరొక స్థానం వచ్చినప్పటికీ, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా లభించకపోవడంతో కమ్యూనిస్టులు చట్టసభల్లో లేని లోటు సామాన్య ప్రజలకు స్పష్టంగా కనిపించింది. ఈ దశలోనే రాష్ట్ర రాజకీయాలు కింది నుంచి పైవరకు పార్టీ ఫిరాయింపులతో భ్రష్టు పట్టిపోయాయి. పాలకులు ప్రశ్నించే గొంతులను నులిమేశారు. హైదరాబాదులో నిరసన హక్కుకు చిహ్నంగా నిలిచిన ధర్నాచౌక్‌ను బందు చేశారు. సమ్మె హక్కులను కాలరాశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెను అణచివేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అయినప్పటికీ ఆ కార్మికులకు కమ్యూనిస్టులు అండగా నిలిచారు. ఆ సమ్మెకు మద్దతుగా కూనంనేని సాంబశివరావు స్వయంగా ఆమరణ దీక్షకు దిగారు. రాష్ట్రంలో కార్మికుల హక్కులు కాలరాయబడకుండా ఉండేందుకు కమ్యూనిస్టులు సర్వం ధారపోశారు. ధర్నా చౌక్ పునరుద్ధరణకు మఖ్దూంభవన్‌లో దీక్షలు చేస్తూ కమ్యూనిస్టులు, ప్రజాతంత్ర శక్తులు, పార్టీలు ఇతర సంఘాలకు పోరాట వేదికగా నిలిచింది సీపీఐ. చట్టసభల్లో ప్రాతినిధ్యం లేనప్పటికీ కమ్యూనిస్టులు చట్టసభల వెలుపల తమ పోరాటాలను ఏ మాత్రం తగ్గనీయలేదు. పేదల కోసం అనేక చోట్ల గుడిసెలు వేయించారు. వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి తదితర జిల్లాల్లో వేల సంఖ్యలో నిరుపేదలకు గుడిసెలు వేసేందుకు రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా సాంబశివరావు నాయకత్వంలో ఎర్రజెండా బాసటగా నిలిచింది. చివరకు రాష్ట్రంలో లౌకిక పునాదులను ధ్వంసం చేసేందుకు మోసపుటెత్తులతో దూసుకుపోతున్న బీజేపీకి కళ్ళెం వేసింది కూడా కమ్యూనిస్టు పార్టీనే. నాడు మునుగోడు ఉపఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ తీసుకున్న నిర్ణయంతో మతోన్మాద శక్తులకు ముకుతాడుపడింది. ఉప ఎన్నికల్లో పాలక పార్టీకి మద్దతు ఇచ్చినప్పటికీ కమ్యూనిస్టు పార్టీ తన పోరాట బాటను విడవలేదు. గుడిసె వాసుల పోరాటం, ఆశ, అంగన్‌వాడి, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమ్మెలు, ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచింది. ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ప్రొఫెసర్లు, రచయితలపై ఉపా, దేశద్రోహ చట్టాలను పెట్టి వారిని అణచివేసేందుకు ప్రయత్నించినప్పుడు కమ్యూనిస్టులే వారికి అండగా నిలిచారు. ఒకవైపు దేశాన్ని మతోన్మాదం కబళిస్తూ, నిరంకుశ పాలకులు చెలరేగిపోతున్న సమయంలో పార్లమెంటులో, అసెంబ్లీలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం లేకపోవడం పెద్దలోటు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పోరాటాల ద్వారా ప్రజల సమస్యలను, హక్కులను ప్రధాన స్రవంతిలో వినిపించడం ఒక భాగమైతే, చట్టసభల్లో అందుకు అనుగుణమైన చట్టాలను తీసుకురావడం, ఉన్న చట్టాలను కోల్పోకుండా బలమైన వాణిని వినిపించడంలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం అత్యవసరం. ధనబలం, కండబలం, మద్యంతో మకిలిపట్టిన ఎన్నికల విధానంలో కమ్యూనిస్టులు నెగ్గుకు రావడం సవాలుగా మారింది. అందుకే కూనంనేని సాంబశివరావు హైదరాబాదులో నిర్వహించిన మొదటి మీడియా సమావేశంలోనే, 'నేను శాసనసభలో కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేను మాత్రమే కాదు, అన్ని వామపక్ష పార్టీలకు, ప్రజాస్వామ్యవాదులకు, ప్రగతిశీల శక్తులందరికీ ప్రతినిధిని' అని ప్రకటించడం యావన్మందికీ ఆనందాన్ని కలిగించింది. కమ్యూనిస్టు పార్టీలు ఖతం అని ప్రచారం చేస్తూ, మతం విద్వేషాలు సృష్టించే వారికి కూనంనేని గెలుపు ఒక సవాల్. తెలంగాణలోనే కాదు, ఆంధ్రప్రదేశ్‌లోను కూనంనేని గెలుపుతో ఎర్రజెండా పార్టీలు, అభిమానులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ప్రజల గొంతుకు అభినందనలు తెలిపారు. ధనస్వామ్యం, కార్పొరేట్ స్వామ్యాల ఉక్కు పిడికిలిలో ఎన్నికల రంగం నలిగిపోతున్న తరుణంలో ఎన్నికలలో దామాషా ప్రాతినిధ్యం కొరకు పోరుసల్పి దామాషా ఎన్నికల విధానాన్ని సాధిస్తే కమ్యూనిస్టుల వాణి చట్టసభల్లో మరింత ప్రతిధ్వనించగలదు. కమ్యూనిస్టులు లేని ప్రజాస్వామ్యం మనజాలదు. కమ్యూనిస్టులు తక్షణమే అధికారంలోకి రాలేకపోయినా ప్రజల తరపున గొంతు వినిపించడంలో, పోరాటం చేయడంలో కమ్యూనిస్టుపార్టీలను మించి మరేపార్టీ ఉండదనడంలో అతిశయోక్తి లేదు. ప్రజల గొంతుకగా ఉంటానంటున్న కూనంనేనికి ఆల్ ది బెస్ట్!

# విజ్ఞాన వెలుగు సావిత్రిబాయి

అసమానతల సమాజంపై ధిక్కార స్వరాలై... అట్టడుగు వర్గాల జీవితాల్లో విజ్ఞానాన్ని నింపడానికి సర్వస్వం త్యాగం చేసిన దంపతులు జ్యోతిరావు ఫూల సావిత్రిబాయి ఫూలే. వారి విశేష కృషి వల్లే నేడు ఈ సమాజంలో ప్రతీ ఒక్కరూ అక్షరాలు నేర్చుకోగలుగుతున్నారు. భర్త అడుగుజాడల్లో నడిచి సంఘంలో జరుగుతున్న అనేక అణచివేతలను ఎదురించిన దీశాలి సావిత్రిబాయి. ఆమె మహారాష్ట్రలోని సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించింది. సావిత్రి బాయి కుటుంబానికి తెలంగాణ ప్రాంతంతో బంధుత్వం ఉంది. వీరి బంధువులు నిజామాబాద్ జిల్లాలో, అదిలాబాద్ చుట్టుపక్కల ఉన్నారు. బోధన్ ప్రాంతపు మున్నూరుకాపులు వీరికి చుట్టాలు. సావిత్రి 1840లో జ్యోతిరావు ఫూలేను వివాహమాడింది. నిరక్షరాస్యురాలైన ఆమెకు భర్తే మొదటి గురువు. ఆయన ప్రోత్సాహంతోనే ఇంట్లోనే విద్యావంతురాలైంది. అహ్మద్‌నగర్‌లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 1848లో భర్తతో కలిసి అట్టడుగు కులాల బాలికల కోసం పుణేలో మొదటి పాఠశాలను ప్రారంభించింది. ఈ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదు. దీంతో ఆమెపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేసేవారు.



బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చేది. ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా 'నా విధిని నేను నిర్వహిస్తున్నాను' అని చెప్పేది. అయినా రోజూ వేధింపులకు విసిగి ఒకరోజు ఒకడి చెంప పగుల కొట్టింది. 1849లో ఫూలే, సావిత్రీబాయి దంపతులు గృహ బహిష్కారానికి గురయ్యారు. ఈ దంపతులు వారి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. ఆమె మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్యపరచడానికి 1852లో మహిళా సేవామండల్‌ను కూడా స్థాపించింది. జెండర్ సమస్యలకు తోడుగా, కుల, పితృస్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారిత కోసం ఈ సంస్థ కృషి చేసింది. మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించినది సావిత్రిబాయి ఫూలే. అసత్యాలతో, అగ్రవర్ణ దురహంకారపు నిచ్చెనమెట్ల కులవ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని శోధించడానికి 1873లో భర్తతో కలసి 'సత్యశోధక్ సమాజ్'ను ప్రారంభించి బాల్యవివాహలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా, వితంతువుల పునర్వివాహాల కోసం అసమాన బ్రాహ్మణిజ వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గర్భవతులైన వారికి పురుళ్లు పోసి వారి కళ్లల్లో వెలుగు చూసారు. అలా పురుడు పోసుకుని తన వద్దేవదిలేసి పోయిన ఓ బిడ్డను అక్కున చేర్చుకున్నారు. యశ్వంత్‌గా నామకరణం చేసి తమ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పెంచి పెద్ద చేసారు. వితంతువులకు శిరోముండనం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు సావిత్రిబాయి. 1868 నుంచి సావిత్రీబాయి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1870లో ఒకసారి 1896లో మరోసారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు కరువు వాతపడిన కుటుంబాలలోని అనాథ బాలలను దాదాపు 2,000 మందిని అక్కున చేర్చుకున్నారు. తమ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించారు.

# ఆగమాగం అవుతున్న చెరుకు రైతు

మెదక్, జనవరి 3,ప్రజాపాలన ప్రతినిధి: జహీరాబాద్ చెరకు రైతు ఆగమైతుపోతున్నాడు. పెద్ద పంట అని ఏడాది అంతా కష్టపడి చెరకు పండిస్తే అది పొలంలోనే చేదెక్కుతున్నది. మరో వైపు క్రషింగ్ చేసే సమయం దాటిపోతున్నా స్థానికంగా ఉన్న చెరకు ఫ్యాక్టరీ తెరుచుకోక పోవడంతో ఆందోళన చెందుతున్నారు చెరుకు రైతులు. జహీరాబాద్ నియోజకవర్గం చెరుకు పంటకు పెట్టింది పేరు. కానీ ప్రస్తుతం అక్కడ చెరుకు వేసిన రైతులు నానా కష్టాలు పడు తున్నారు. స్థానికంగా ఉన్న ట్రైడెంట్ షుగర్ ఫ్యాక్టరీ వాళ్ళు రైతులకు ఇవ్వాల్సిన పాత బకాయిలను ఇప్పటి వరకు చెల్లించక పోవడమే కాకుండా.. పంట చేతికి వచ్చిన కూడా ఇప్పటి వరకు క్రషింగ్ ప్రారంభం చేయక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రైతులు. అసలే పాత బకాయిలు రాక పెట్టుబడికి అప్పుల పాలైతే.. పంటను నరికి పదులు.. వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫ్యాక్టరీలకు తరలించుకోవాలని అధికారులు సూచిస్తుండడంతో అ మాటలు విని కళ్లు తేలేస్తున్నాడు చెరుకు రైతన్న. జహీరాబాద్ డివిజన్‌లో 22 వేల ఎకరాల్లో చెరుకు పంట సాగు కాగా.. దాదాపు 8 లక్షల టన్నుల చెరకు ఉత్పత్తి అవుతుంది అని అంచనా.. వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన జహీరాబాద్ ప్రాంతంలో చెరకు, అల్లం, బంగాళదుంప, అరటి, బొప్పాయి తదితర పంటల సాగు చేస్తుంటారు. వీటిలో అత్యధిక విస్తీర్ణంలో సాగు చేసేది చెరకు పంట. వ్యయప్రయాసలు ఎక్కువైనా పెద్ద పంట అని, లాభాలు సాధించవచ్చనే నమ్మకంతో రైతులు తరతరాలుగా చెరకు వైపే మొగ్గు చూపుతున్నారు. ఈ ప్రాంత భూములు చెరకు సాగుకు అనుకూలంగా ఉండడం మరో కారణం. డివిజన్‌లో ఏటా సగటున 25 వేల ఎకరాల్లో చెరకు పంట సాగు చేస్తుంటారు. కాగా ఈ ప్రాంతంలో యాభై ఏళ్ల క్రితమే చెరకు ఫ్యాక్టరీ ఏర్పాటు అయ్యింది. జహీరాబాద్ డివిజన్‌లో చెరకు పంట ఎక్కువగా సాగు చేస్తుం డడంతో దివంగత నేత, మాజీ మంత్రి బాగారెడ్డి 1970లో నిజాం షుగర్స్ పేరిట మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలో చక్కెర కర్మాగారం ఏర్పాటు చేయించారు. అప్పట్లో రోజుకు 1,500 టన్నుల క్రషింగ్ సామర్థ్యంతో ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారు. భారీ చక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటు కావడంతో అప్పట్లో 5 వేల ఎకరాల్లో సాగు చేసే చెరకు పంట విస్తీర్ణం క్రమంగా పెరుగుతూ 25 వేల ఎకరాలకు విస్తరించింది. ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన నిజాం షుగర్స్‌ను వివిధ కారణాలతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో ప్రైవేటు వ్యక్తులకు విక్రయించారు. దీంతో ఫ్యాక్టరీ పేరు 'ట్రైడెంట్'గా మరింది. పేరు మారినా కర్మాగారాన్ని కొనసాగించారు. జహీరాబాద్ నియోజక వర్గంలోని 30 గ్రామాల



పరిధిలోని రైతులతో ముందుగానే ఒప్పందం చేసుకుని చెరకు పంటను కొనుగోలు చేసేవారు. మొదట్లో ప్రతీ సంవత్సరం 90 రోజులు.. ప్రతీరోజు 1,500 టన్నుల చొప్పున చెరకును గానుగ ఆడించేవారు. పంట విస్తీర్ణం పెరగడంతో క్రమంగా 150 రోజుల వరకు క్రషింగ్ చేయడం ప్రారంభించారు. ఫ్యాక్టరీలో 3 లక్షల టన్నుల చెరకును క్రషింగ్ చేశారు. మిగిలిన పంటను రైతులు పొరుగునే ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర పరిధిలో ఉన్న ఫ్యాక్టరీలకు తరలించి పొలాల్లో నుంచి రూపుచేసుకునేవారు. కాగా గత నాలుగైదేళ్లుగా ట్రైడెంట్ చక్కెర కర్మాగారం గాడి తప్పింది. చెరకు క్రషింగ్ జరుగుతున్నప్పటికీ రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించడం లేదు. ట్రైడెంట్ యాజమాన్యం ఏటా రైతులకు రూ.80 కోట్లకు పైగా చెరకు బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. గతంలో పంటను ఫ్యాక్టరీకి తరలించిన తరువాత 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో బిల్లులను జమ చేసేవారు. నాలుగైదేళ్లుగా రైతులకు బిల్లులు సకాలంలో చెల్లించడం లేదు..రైతులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తేనే యాజ మాన్యం విడతల వారీగా బిల్లులను చెల్లించే స్థితికి చేరుకున్నది.రెండు మూడేళ్లుగా రాజకీయ నాయకులు,ఉన్నతాధికారులు, కలెక్టర్ పరిశ్రమ యాజమాన్యం పై ఒత్తిడి తీసుకు వచ్చి బిల్లులు ఇప్పిస్తున్నారు. ఎంత ఒత్తిడి చేసినా విడతలవారీగా కొద్దికొద్దిగానే బిల్లులు చెల్లిస్తున్నది కంపెనీ యాజమాన్యం. ఈ ఏడాది పంటను విక్రయిస్తే మరుసటి ఏడాది పంట కోతల వరకు బిల్లు చెల్లిస్తూనే ఉన్నారు. సీజన్‌లో జరిగిన పంటకు సంబంధించి ఈసారి రైతులకు రావాల్సిన రూ.80 కోట్లలో ఇప్పటి వరకు రూ.72 కోట్లను దశలవారీగా చెల్లించారు. ఇంకా రూ.8 కోట్లకు పైగా బిల్లులు ఇవ్వాల్సి ఉంది. పెండింగ్ బిల్లుల విషయమై అధికారులు యాజామాన్యంపై ఇప్పటికీ ఒత్తిడి తెస్తునే ఉన్నారు. నిబంధన ప్రకారం అధికారులు ఇప్పటి వరకు 6 నోటీసులను యాజమాన్యానికి అందజేశారు. 7వ నోటీసును కూడా అందజేసేందుకు సిద్ధమయ్యారు. రెవెన్యూ రికవరీ యాక్టును ప్రయోగించి కర్మాగారం ఆస్తులను వేలం వేసి బిల్లులను ఇప్పించేం దుకు సన్నద్ధమవుతు న్నారు. ఇప్పటివరకు అధికారులతో జరిగిన పలు సమావేశాల్లో ట్రైడెంట్ కంపెనీ యాజమాన్యం పెండింగ్ బిల్లులను పూర్తిగా చెల్లించి కర్మాగారాన్ని తిరిగి ప్రారంభిస్తామని చెబుతూ వస్తున్నది.కానీ అక్టోబర్-నవంబర్ నెలల్లో ప్రారంభం కావాల్సిన క్రషింగ్ ఇప్పటివరకు మొదలుకాలేదు. డిసెంబరు పూర్తి అయిన కూడా బిల్లులే ఇంకా చెల్లించక పోవడంతో రైతుల నమ్మకం సడలిపోతున్నది. చెరకు పంటను 8 నుంచి 10 నెలల మధ్యలో క్రషింగ్ చేస్తునే ఆశించిన దిగుబడి వస్తుంది. 10 నెలలు దాటితే చెరకు బెండుగా మారుతుంది. నాణ్యత, బరువు తగ్గిపోతుంది. ఈసారి పంట వేసుకుని ఏడాదికి దగ్గర వస్తుం డడంతో దిగుబడి, నాణ్యత కోల్పోతున్నది. ట్రైడెంట్ కర్మాగారం తెరుచుకోక పోవడంతో కళ్ల ఎదుటనే పంట పాడవుతుంటే రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. చేతికొచ్చిన పంటను పొలాల్లో నుంచి ఎలాగైనా తరలించి రూపుచే సుకోవాలనే ఆరాటంతో జహీరా బాద్‌కు పొరుగునే ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర పరిధిలోని కర్మాగా రాలకు తరలిస్తున్నారు. తక్కువ ధరకైనా అమ్మేసు కుంటున్నారు.ఈ ఏడాది జహీరాబాద్ డివిజన్‌లో 22 వేల ఎకరాల్లో రైతులు చెరకు పంటను సాగు చేశారు. 8 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. ట్రైడెంట్ కర్మాగారంలో క్రషింగ్ జరుగక పోవడంతో అధికారులు ప్రత్యా మ్నాయ ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం పంటలో 7 లక్షల టన్ను లను వివిధ ప్రాంతాల్లో కర్మాగా రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. సంగారెడ్డి సమీపంలోని గణపతి చక్కెర కర్మాగారానికి 4 లక్షల టన్నులు, కామారెడ్డి జిల్లా మాగిలోని గాయత్రి చక్కెర పరిశ్రమకు 3 లక్షల టన్నులను తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు సమాచారం.లక్ష టన్నుల చెరకును రైతులు విత్తనం కోసం వాడుకుంటారని తెలుస్తుంది. స్థానికంగా ఉన్న ట్రైడెంట్ ఫ్యాక్టరీ తెరుచుకోకపోవడంతో ఇతర చోట్లకు చెరకును తరలించాలని అధికారులు సూచిస్తున్న అందుకు విపరీతంగా ఖర్చవుతుందని రైతులు పేర్కొంటున్నారు. చెరకు పంట సగటున ఎకరాకు 30-40 టన్నుల దిగుబడి వచ్చి, సకాలంలో క్రషింగ్‌కు తరలిస్తేనే రైతులకు లాభదాయకంగా ఉంటుంది. ఖర్చులు పోనూ టన్నుకు రూ.1,800 వరకు లాభం వస్తుంది.

ఈసారి కాలం మించి పోవడంతో దిగుబడి తగ్గే అవకాశం ఉంది. ప్రభుత్వం సూచించిన గణపతి ఫ్యాక్టరీ జహీరా బాద్ నుంచి 60 కిలోమీటర్లు, గాయత్రీ షుగర్స్ 100 కిలో మీటర్లకు పైగా దూరంలో ఉంటుంది. అంతదూరం తరలిస్తే కోత, రవాణా ఖర్చులు పోనూ పెట్టుబడి ఖర్చులైనా తిరిగి వచ్చే పరిస్థితి ఉండదని రైతులు పేర్కొంటున్నారు.

## ఇంటర్ ఎగ్జామ్స్ కు 10.59 లక్షల మంది



హైదరాబాద్, జనవరి 2 తెలంగాణలో ఇంటర్ పరీక్షా కేంద్రాల సంఖ్య ఈ ఏడాది పెరిగింది. ప్రస్తుత కేంద్రాలకు అదనంగా మరో 32 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య పెరిగిన దృష్ట్యా పరీక్షాకేంద్రాలను పెంచాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య గతేడాదితో పోల్చితే ఈసారి 30 వేలు అదనంగా పెరిగింది. గతేడాది ఇంటర్ పరీక్షలకు 1,480 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేయగా, ఈ ఏడాది 1,512 పరీక్షాకేంద్రాలను సిద్ధం చేయనున్నారు. ఈ ఏడాది మొత్తం 10,59,233 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో ఇప్పటివరకు 9,77,040 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. జనవరి 3 వరకు విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉంది. విద్యార్థులు రూ.2,500 ఆలస్య రుసుముతో ఫీజు చెల్లించవచ్చు. ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూలును ఇంటర్ బోర్డు డిసెంబరు 28న విడుదల చేసిన సంగతి తెలిసిందే. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ ఫస్టియర్, ఫిబ్రవరి 29 నుంచి ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 17న ఎథిక్స్ ఉ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, ఫిబ్రవరి 19న ఎన్విరాన్‌మెంటల్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇంటర్ రెగ్యులర్ పరీక్షలతోపాటు, ఒకేషనల్ పరీక్షలు కూడా ఫిబ్రవరి 28న ప్రారంభంకాన్నాయి. ఇంటర్ ఫస్టియర్ ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 11 వరకు, ఇంటర్ సెకండియర్ ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 29 నుంచి మార్చి 12 వరకు జరుగనున్నాయి. ఆయాతేదీల్లో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు సెకండ్ ఇయర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది తొలిసారిగా ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్స్‌ను నిర్వహించనున్నారు. ఈ ప్రాక్టికల్స్‌ను ఫిబ్రవరి 16న నిర్వహించనున్నారు. ఇంగ్లిష్ థియరీ పరీక్షకు 80 మార్కులకు ఉండనుండగా.. ప్రాక్టికల్ పరీక్షకు 20 మార్కులు ఉండనున్నాయి.

ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు..

28-02-2024: సెకండ్ లాంగ్వేజ్ పేపర్-ఎ

01-03-2024: ఇంగ్లిష్ పేపర్-ఎ

04-03-2024: మ్యాథమెటిక్స్ పేపర్-ఎం, బాటనీ పేపర్-ఎ, పొలిటికల్ సైన్స్ పేపర్-ఎ

06-03-2024: మ్యాథమేటిక్స్ పేపర్-ఎః, జువాలజీ పేపర్-ఎ, హిస్టరీ పేపర్-ఎ

11-03-2024: ఫిజిక్స్ పేపర్-ఎ, ఎకనామిక్స్ పేపర్-ఎ

13-03-2024: కెమిస్ట్రీ పేపర్-ఎ, కామర్స్ పేపర్-ఎ

15-03-2024: పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-ఎ, బ్రిడ్జి కోర్స్ మ్యాథ్స్ పేపర్-ఎ

18-03-2024: మోడర్న్ లాంగ్వేజ్ పేపర్-ఎ, జియోగ్రఫీ పేపర్-ఎ

ఇంటర్ సెకండ్ పరీక్షలు..

29-02-2024: సెకండ్ లాంగ్వేజ్ పేపర్-ఎఎ

02-03-2024: ఇంగ్లిష్ పేపర్-ఎఎ

05-03-2024: మ్యాథమెటిక్స్ పేపర్-ఎఎం, బాటనీ పేపర్-ఎఎ, పొలిటికల్ సైన్స్ పేపర్-ఎఎ

07-03-2024: మ్యాథమెటిక్స్ పేపర్-ఎఎః, జువాలజీ పేపర్-ఎఎ, హిస్టరీ పేపర్-ఎఎ

12-03-2024: ఫిజిక్స్ పేపర్-ఎఎ, ఎకనామిక్స్ పేపర్-ఎఎ

14-03-2024: కెమిస్ట్రీ పేపర్-ఎఎ, కామర్స్ పేపర్-ఎఎ

16-03-2024: పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-ఎఎ, బ్రిడ్జి కోర్స్ మ్యాథ్స్ పేపర్-ఎఎ

19-03-2024: మోడర్న్ లాంగ్వేజ్ పేపర్-ఎఎ, జియోగ్రఫీ పేపర్-ఎఎ

## 70 వేలకు చేరువలో బంగారం...



ముంబై, జనవరి 3, ప్రజాపాలన ప్రతినిధి: కొత్తేడాదిలో యెల్లో మెటల్ ధరల పెరుగుదల ప్రారంభమైంది. మూడు రోజులుగా బంగారం ధరలు స్థిరంగా కొనసా గడంతో బంగారం ప్రియులు కాస్త ఊపిరిపీల్చుకున్నారు. కొత్త ఏడాది లోనూ పసిడి రెక్కలు కట్టుకుని ఎగురుతోంది, అంతర్జా తీయ మార్కెట్‌లో రోజురోజుకు పైపైకి చేరుతోంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,075 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో 10 గ్రాముల ఆర్నమెంట్ బంగారం (22 కేరెట్లు) ధర 200 రూపాయలు, స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 220 రూపాయలు, 18 కేరెట్ల గోల్డ్ రేటు 220 రూపాయల చొప్పున పెరిగాయి. కిలో వెండి రేటు ? 300 పైకి చేరింది. బుధవారం దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లో బంగారం ధరలో పెరుగుదల కనిపించింది. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్ని పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలో పెరుగుదల ఉంటుందని ఇది వరకే నిపుణులు అంచనా వేశారు. 2024లో పసిడి ధరలు ఓ రేంజ్‌లో పెరగడం ఖాయమని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది చివరి నాటికి 20 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 70 వేల మార్కుని చేరుకోవడం ఖాయమని అంచనా వేస్తున్నారు. దీంతో బంగారం అంటేనే ప్రజలు భయపడే పరిస్థితి వచ్చింది. బుధవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ. 200 పెరగగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 220 వరకు పెరిగింది. దీంతో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 58,750 వద్ద కొనసాగుతుండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 64,090కి చేరింది. మరి నేడు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం?దేశరాజధాని న్యూఢిల్లీలో బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్&ఢ ధర రూ. 58,900గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 64,240గా ఉంది. ఇక ఆర్థిక రాజధాని ముంబయి విషయానికొస్తే ఇక్కడ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58,750కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 64,090గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ. 59,200, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 64,580గా ఉంది. కోల్‌కతా విషయానికొస్తే ఇక్కడ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58,750 కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 64,090గా ఉంది. బెంగళూరు విషయానికొస్తే ఇక్కడ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58,750కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 64,090గా ఉంది.తెలుగు రాష్ట్రాల విషయాని కొస్తే బుధవారం హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58,750గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 64,090 వద్ద కొనసా గుతోంది. అలాగే విజయవాడ విషయానికొస్తే ఇక్కడ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58,750గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.64,090 వద్ద కొనసాగుతోంది. విశాఖపట్నంలో బుధవారం 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58,750కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 64,090 వద్ద కొనసాగుతోంది.వెండి కూడా బంగారం బాటలోనే ప్రయణిస్తోంది. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లో వెండి ధరల్లో పెరుగుదల కనిపించింది. బుధవారం కిలో వెండి ధర ఏకంగా ఒకేసారి రూ. 300 పెరగడం గమనార్హం. దీంతో ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 78,900కి చేరింది. ఇక ముంబ యిలో రూ. 78,900 వద్ద కొన సాగుతోంది. చెన్నై, హైదరా బాద్, కేరళల, విజయవాడ, విశాఖ పట్నంలో కిలో వెండి ధర అత్యధి.కగా రూ. 80,300కి చేరడం గమ నార్హం.

## వారంలో భారీగా పెరిగిన కోడిగ్రుడ్లు



హైదరాబాద్, జనవరి 3, తెలంగాణలో నిత్యావసరాల ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఒకదాని రేట్లు కాస్త తగ్గుతున్నాయనే సరికి మరొక వస్తువు ధర పెరిగేందుకు రెడీగా ఉంటోంది. మొన్నటివరకు ఉల్లిగడ్డలు కన్నీళ్ళు తెప్పించాయి. టమాల ధరలు కొండెక్కగా పచ్చి మిర్చి కూడా మిన్నంటింది. ఇలా ఒక్కొక్కటిగా ధరల్లో మండిపోతూ సామాన్యుని జేబుకు చిల్లు పెడుతున్నాయి. ఇక ఇప్పుడు కోడిగుడ్ల ధరలు అమాంతం పెరిగిపోయాయి. రాష్ట్రంలో కోడిగుడ్ల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. గత నెల కార్తీకమాసం కావడంతో చికెన్, గుడ్ల లెక్కలు కాస్త తగ్గుదల కనిపించింది. కార్తీకమాసం ముగిసిన తర్వాత కోడి గుడ్ల వినియోగం విపరీతంగా పెరగటంతో ధర కూడా అదే స్థాయిలో పెరిగింది. గత నెలలో ఒక్కో గుడ్డు ధర కేవలం రూ.5.50 మాత్రమే ఉండగా.. వారం రోజుల క్రితం రూ.6కు చేరుకుంది. ఇప్పుడు ఏకంగా రూ.7 నుంచి 8 గా పలుకుతోంది.వారం రోజుల్లోనే డజను గుడ్ల ధర ఏకంగా రూ.72 నుంచి రూ.84కు చేరుకోవటం గమనార్హం. హోల్‌సేల్‌లో ఒక్కో గుడ్డు ధర రూ.5.76 ఉండగా.. రిటైల్ మర్కెట్లో రూ.7గా అమ్ముతున్నారు. కొన్ని దుకాణాల్లో అయితే రూ.7.50, రూ.8గా కూడా అమ్ముతున్నారు. ప్రస్తుతం ఒక కేసు గుడ్ల ధర రూ.180 నుంచి రూ.200 పలుకుతోంది. రిటైల్ మార్కెట్‌లో రూ.7 నుంచి రూ.8 వరకు అమ్ముతున్నారు. మరోవైపు.. చికెన్ ధర కూడా పెరిగిపోయింది. గత నెలలో కిలో చికెన్ రూ.170 నుంచి రూ.190 వరకు ఉండేది. అయితే తాజాగా రూ.240కి చేరటం గమనార్హం. ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు మార్కెట్ నిపుణులు. క్రిస్మస్ వేడుకలు, న్యూ ఇయర్ ఈవెంట్స్ రావడంతో ప్రతి ఒక్కరూ బిర్యానీలకు మొగ్గ చూపారు. దీంతో చికెన్ డిమాండ్ పెరిగిపోయింది. ఇదే అదునుగా భావించి వ్యాపారస్తులు ధరలు పెంచేస్తున్నారు. మరో 10 రోజుల తరువాత సంక్రాంతి పండుగ ఉండటంతో ప్రతి ఒక్కరూ ఇంట్లో నాన్ వెజ్ వండుకునేందుకు ఆసక్తి చూపిస్తారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పక తప్పదు.

